క్లుప్తంగా

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం


ఆహ్వాన పత్రం అందిస్తున్న నిర్వాహకులు

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్‌లో వచ్చేనెల 14న నిర్వహించే సీతారామచంద్ర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరు కావాలని ఆలయ నిర్వాహకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను శనివారం ఆహ్వాన పత్రం అందించారు. కార్యక్రమంలో ముష్కె వెంకట్ రెడ్డి, రామడుగు విజయ్‌కుమార్, సామనపల్లి భూమాచారి, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవం ఆహ్వాన పత్రిక..

రామడుగు: రామడుగు మండలంలోని గోపాల్‌రావుపేటలో ఏప్రిల్ 3న నిర్వహించే శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను నిర్వాహకులు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వేంకటేశ్వర్ రావుకు శనివారం అందజేశారు. నిర్వాహకులతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి ఉన్నారు.

చిత్రలేఖనం పరీక్షలో ప్రతిభ


ప్రతిభచాటిన విద్యార్థులు

మానకొండూర్: 2025 జనవరిలో నిర్వహించిన ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ తెలంగాణ, టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్, చిత్రలేఖనం పరీక్షల్లో కరీంనగర్ జిల్లా మానకొండూరు దేవంపల్లి ఎస్సీ గురుకుల పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో డ్రాయింగ్ హయ్యర్‌లో 7గురు విద్యార్థులు, డ్రాయింగ్ లోయర్‌లో 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం తెలిపారు.

యాత్ర సన్నాహక సమావేశం

రామడుగు: మండలంలోని షానగర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్ శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్ అధ్యక్షతన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతీ ఇంటికి చేరేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నరెడ్డి, నాయకులు కోల రమేశ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఎల్కపల్లి లచ్చయ్య, బొమ్మరవేని తిరుపతి, పర్శరాంగౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

మానకొండూర్: మానకొండూర్ జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. హర్యానా రాష్ట్రానికి చెందిన వివిధ అంశాలు విద్యార్థులకు వివరించారు. హర్యానా సంస్కృతి, సంప్రదాయాలను ఉపాధ్యాయులు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న సంపత్

మానకొండూర్: ఏప్రిల్ 2 నుంచి 6 వరకు తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో జరిగే సీపీఎం 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంకరి సంపత్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మండల కార్యదర్శి సీహెచ్ భద్రయ్య అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గట్టు సతీశ్, కిషోర్, నాగిరెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉగాది సంబరాలు


అర్నకొండ జెడ్పీహెచ్ఎస్‌లో ఉగాది వేడుకలు

చొప్పదండి: మండలంలోని ఆయా పాఠశాలల్లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం ఉగాది పచ్చడి తయారు చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు సేవించారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పాఠశాల కాదు.. పానశాల!



వీణవంక: వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మందుబాబులు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. పోలీస్‌స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలో ఉన్న ఈ పాఠశాలలో కొందరు సాయంత్రం 6 దాటిందంటే మద్యం తాగుతూ కనిపిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించనివారికి పాలించే అర్హత లేదు

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

తిమ్మాపూర్: రాజ్యాంగాన్ని గౌరవించని పార్టీలకు పాలించే అర్హత లేదని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహనీయులను అవమానపర్చేలా వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట చేపట్టిన దేశవ్యాప్త ప్రచారోద్యమంలో భాగంగా శనివారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. జాతిపిత గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను దేశ ప్రజలు క్షమించరన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ×జై బాపు, జై భీమ్, జై సంవిధాన్× పేరిట ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, పార్టీశ్రేణులంతా భాగస్వాములైన బీజేపీ తీరును ఎండగడుతూ ప్రజలను జాగృతపర్చాలని కోరారు. అదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, గోపగోని బసవయ్యగౌడ్, ముస్కు ఉపేందర్‌రెడ్డి, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, గోపు మల్లారెడ్డి, సిరాజ్ హుస్సేన్, మర్రి ఓదెలుయాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి మహేందర్‌రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, జెల్ల ప్రభాకర్, ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, దేవేంద్ర, సత్యారెడ్డి, ఎల్గందుల ప్రసాద్, ఎం.రాజేశం, తాట్ల వీరేశం, సురేందర్, సందీప్‌కుమార్, బండిపల్లి రాజు, శ్రీనివాస్‌రెడ్డి, బండారు రమేశ్, మాచర్ల ఆంజనేయులు, రమేశ్, రాము, రమేశ్‌కుమార్‌యాదవ్, కొంద్ర సురేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవానికి రండి


ఆహ్వాన పత్రిక అందిస్తున్న గ్రామస్తులు

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఏప్రిల్ ఒకటిన నిర్వహించే శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని గ్రామస్థులు శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కోలపురి శ్రీకాంత్, ఆలయ అర్చకులు బైరి కృష్ణమూర్తి, దుంపల ఐలేందర్, పెరుమాండ్ల పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి


ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: వేసవి కాలంలో నియోజకవర్గంలోని మున్సిపాలిటీలు, గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కోరారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం తాగు, సాగునీటి ఇబ్బందులు లేకుండా చూసిందన్నారు. కార్యక్రమంలో భగీరథ డీఈ బాలరాజు, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చెక్కు అందజేత

నియోజకవర్గంలో ఇటీవల ప్రమాదవశాత్తు చనిపోయిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా కింద మంజూరైన నాలుగు లక్షల రూపాయల చెక్కును శనివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కలిపాక శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌రావు, నాయకులు గందె శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే

రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని సాయి ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముస్లింల పవిత్రమాసం రంజాన్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు అన్యాయం జరుగుతుందని, బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వం తరఫున రంజాన్ తోఫా అందించిందని గుర్తు చేశారు.

సాగునీటి విడుదల గడువు పెంచాలని వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శంకరపట్నం: సాగునీటి గడువు పెంచాలని తహసీల్దార్ భాస్కర్‌కు అంబేడ్కర్ సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. యాసంగి వరిపంటలు ఎండిపోకుండా ఉండేందుకు ఏప్రిల్ చివరి వరకు గడువు పెంచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సంఘం మండల అధ్యక్షుడు సతీశ్, బొజ్జ రవి, దాసారపు భద్రయ్య, శంకర్, మొగిళి, ఓదెలు తదితరులు ఉన్నారు.

ఉపకాలువకు సాగునీటి విడుదలపై హర్షం


సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

గన్నేరువరం: మిడ్‌మానేరు ప్రాజెక్టు కుడికాలువ ద్వారా మండలంలోని పారువెల్ల గ్రామం వెళ్లే ఉపకాలువకు శనివారం సాగునీరు పునర్ ప్రారంభమైనట్లు కేడీసీసీబీ డైరెక్టర్ అలువాల కోటి తెలిపారు. ఈ సందర్భంగా పారువెల్ల గ్రామంలో సాగునీటి కాలువ నీటిలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పెద్ద చెరువులోకి నీటిని తరలించి నింపడానికి కసరత్తు జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిక్కిల తిరుపతి, నర్సింహారెడ్డి, బండిపెల్లి సంతోష్, కేకే, లింగంపల్లి పోచయ్య, చిన్న రాజురెడ్డి, మహంకాళి మల్లయ్య, అనంతరెడ్డి, తిరుపతిరెడ్డి, అంజయ్య, శ్రీను, అనిల్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రూ.7 లక్షలకు సుందరగిరి వారసంత వేలం


వేలం నిర్వహిస్తున్న అధికారులు

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి వారసంత వేలంపాట శనివారం తహసీల్దార్ తహసీల్దార్ ఎం.రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రూ.7 లక్షలకు పరకాలకు చెందిన పొరండ్ల రమేశ్ వేలంపాట దక్కించుకున్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మండల పంచాయతీ అధికారి రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి గోదరి అజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేశవపట్నం వారసంత రూ.4.11 లక్షలకు...

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం వారసంత వేలం రూ.4.11 లక్షలు పలికినట్లు ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు. కేశవపట్నం గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన వేలంపాటలో 12 మంది పాల్గొనగా సముద్రాల సంపత్ వేలం దక్కించుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్, కార్యదర్శి నర్సయ్యలు ఉన్నారు.

బాలకవి సమ్మేళనం


సమ్మేళనంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మోడల్ స్కూల్‌లో శనివారం బాలకవి సమ్మేళనం నిర్వహించారు. ఉగాది , రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది ప్రాముఖ్యత, రంజాన్ విశిష్టత గురించి ప్రిన్స్‌పాల్ సరిత వివరించారు.

చిన్నముల్కనూర్‌లో..

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్ ఆదర్శపాఠశాలలో ముందుస్తు ఉగాది నిర్వహించారు. పంచాంగ శ్రవణం నిర్వహించారు. ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రానైట్ పరిశ్రమకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



మాట్లాడుతున్న ప్రణీత్‌రావు

కొత్తపల్లి: వెంటిలేటర్‌పై ఉన్న గ్రానైట్ పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవడం ఆనందంగా ఉందని ఉమ్మడి జిల్లా గ్రానైట్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. కొత్తపల్లి మండలం శ్రీరాములపల్లి శివారులోని జిల్లా అసోసియేషన్‌లో శనివారం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జువ్వాడి ప్రణీత్ రావు, షేక్ మునీర్‌బాషాలు మాట్లాడుతూ స్లాబ్ సిస్టం కింద ఒక కట్టర్‌కు నెలకు రూ.23,560 చెల్లించాల్సి ఉండగా, రూ16 వేలకు తగ్గిస్తూ మూడేళ్ల సమయానికిగాను ప్రభుత్వం జీఓ నెంబర్ 11 ను జారీ చేసిందన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న గ్రానైట్ పరిశ్రమను ఆదుకునేందుకు ప్రభుత్వం చేసిన సహాయానికి తామంతా రుణపడి ఉంటామన్నారు. గత పదేళ్లుగా రాయితీలు రాక జీవన్మరణ స్థితిలో ఉన్న పరిశ్రమను ఆదుకునేందుకు ప్రాధాన్యతక్రమంగా ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేకుండా సుమారు రూ.100 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడం సంతోషంగా ఉందన్నారు. అసోసియేషన్ కోశాధికారి నరేష్, మాజీ అధ్యక్షుడు మధు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటా సామాజిక సర్వే

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్ గ్రామంలో వాగేశ్వరీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా సామాజిక సర్వే నిర్వహించారు. శనివారం ఐదో రోజు కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేసుకున్నారు. బీవీఆర్ విద్యాసంస్థల అధినేత గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థినులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని తెలిపారు.

పేద ముస్లింలను ప్రభుత్వం ఆదుకోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి, ఏకానందం


తిమ్మాపూర్: నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దేవేందర్‌రెడ్డి, ఏకానందం


రామడుగు: కానుకలు స్వీకరిస్తున్న ముస్లింలు

తిమ్మాపూర్: పేదముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండి వారిని ఆదుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం కోరారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లో పేద ముస్లిం కుటుంబాలకు ఉల్లెంగుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఉల్లెంగుల సేవాట్రస్ట్ చైర్మన్ ఏకానందం, కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ట్రస్ట్ నిర్వాహకులు పద్మ, నవీన్ సుమారు 50 పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఏకానందం మాట్లాడుతూ.. ఏటా ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేద ముస్లింలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బండారి కుమార్, అడిచర్ల సత్యం, గూడ తిరుపతి, ఎడ్ల బుచ్చిరెడ్డి, జక్కని రవీందర్, మాశెట్టి శివకృష్ణ, గంగరాజం, నజీర్, అక్బర్, జానీ, సలీం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

30కుటుంబాలకు రంజాన్ కానుకలు

రామడుగు: మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ తోట సత్యం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 30 కుటుంబాలకు రూ.1500 చొప్పున రంజాన్ కానుకగా ఆర్థికసాయం అందజేశారు. మహ్మద్ యూనిస్, అబ్దుల్ మజీద్, ఇమాం పాల్గొన్నారు.

గుంత పూడ్చివేత


గుంతను పూడుస్తున్న మున్సిపల్ సిబ్బంది

సాక్షి స్పందన

చొప్పదండి: పట్టణంలోని 13వ వార్డు రోడ్డు మధ్యలోని గుంతతో ప్రయాణికుల ఇబ్బందిపై శనివారం 'సాక్షి' పత్రికలో ప్రచురితమైన వాట్సప్ కథనంపై మున్సిపల్ కమిషనర్ నాగరాజు స్పందించారు. సిబ్బందితో గుంతను మట్టితో నింపి పూడ్చి వేయించారు. దీంతో స్థానికులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

ముందస్తు ఉగాది, రంజాన్ సంబరాలు


పండుగల విశిష్టత వివరిస్తున్న ఉపాధ్యాయులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది, రంజాన్ పండుగ సంబరాలను శనివారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు జెరినా అంజుమ్ మాట్లాడుతూ.. కులమతాలకతీతంగా పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు అవినాశ్, రాజేందర్, ఐలయ్య, స్వామి, సంతోష్, స్రవంతి, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ రమేశ్, అధ్యాపకులు

జమ్మికుంట: ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రమేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతుల నిర్వహణ గోడ పత్రికను ఆవిష్కరించారు. కంప్యూటర్ శిక్షణలో ఎంఎస్ వర్డ్, ఎంఎస్ ఎక్సెల్, పవర్ పాయింట్ ప్రదర్శన వంటి అంశాలపై బోధన ఉంటుందన్నారు. ఏప్రిల్ 7 నుంచి కంప్యూటర్ తరగతులు ప్రారంభమౌతాయని, ఆసక్తి ఉన్న ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 4 లోగా రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం హాల్ టికెట్ జిరాక్సులను దరఖాస్తు ఫాంకు జత చేసి ఇవ్వాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఓదెల్‌కుమార్, డా.రాజేంద్రం, డా.గణేశ్, డా.రవి, డా.సుష్మ, రవీందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోచమ్మ గుడి వద్ద తాగునీటి వసతి

తిమ్మాపూర్: మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద దాదాపు ఎనిమిదేళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంక్ అసంపూర్తిగా పనులు చేసి నిలిపివేశారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు రాగుల పర్శరాములుగౌడ్ సొంత డబ్బులు రూ.15 వేలు వెచ్చించి గుడి వద్ద నిరంతరం వాటర్ ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా పర్శరాములుగౌడ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సన్న బియ్యంతో నిరుపేదల్లో సంతోషం

చొప్పదండి: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టడంతో నిరుపేదల్లో సంతోషం వెల్లివిరుస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ అన్నారు. ఉగాదిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు.

కార్మికుల పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి


మాట్లాడుతున్న ఎంఈవో రవీందర్

కరీంనగర్‌రూరల్: ఇటుకబట్టీ కార్మికుల పిల్లలకు పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎడ్యుకేషన్ క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ మండలం చెర్లభూత్కూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న కార్మికుల పిల్లల ప్రగతిని ఎంఈవో రవీందర్‌తో కలిసి పరిశీలించారు. మాతృభాష ఒడియాతో పాటు ఇంగ్లిష్, హిందీ, గణితంపై కనీస స్థాయిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ఎంఈవో రవీందర్ మాట్లాడుతూ చెర్లభూత్కూర్, మొగ్దుంపూర్, బొమ్మకల్ గ్రామాల్లోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మాములు విద్యార్థులతో వారికి విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు భారతి, సీఆర్పీ రమేశ్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.